# కాషాయం గూటికి మాజీ మున్సిపల్ చైర్మన్..

**ఒక ఎంపీ అధ్వర్యంలో హైదరాబాద్ బీజేపీ పెద్దలతో చర్చలు..!**

**తన వర్గం వారు ఒకే అంటే మూహూర్తం పీక్స్**



**మన తొలివెలుగు, గద్వాల బ్యూరో ప్రతినిధి గడ్డం సుధాకర్** :రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు అంటారు. అలాగే నడుస్తుంది ప్రస్తుత గద్వాల రాజకీయం. గతంలో మున్సిపల్ చైర్మన్ గా పదవి అనుభవించిన ఒక నేత గత ఓటమి తర్వాత జీర్ణించుకోలేక తను రాజకీయంగా ఎలాగైన పుంజుకోవాలనే తపనతో ఇప్పుడు బీజేపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. హైదరాబాద్ లో ఒక ఎంపీ అధ్వర్యంలో బీజేపీ అగ్ర నాయకులతో మంతనాలు జరిపినట్లు వినికిడి. కగా ఇట్టి విషయంపై ఇప్పటికైతే ఆ మాజీ మున్సిపల్ చైర్మన్ బయటకు పొక్కకుండ లోలోపల తనకు అనుకూలమైన వర్గంతో చర్చలు చేస్తున్నట్లు తెలుస్తుంది. అంతా ఓకే అయితే తన వర్గంతో కాషాయ కండువా కప్పుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం ఆధికారం లేకపోవడంతో తన వర్గం వారు ఒక్కొక్కరుగా బయటకు పోతున్న నేపథ్యంలో ఇక తన భవిష్యత్తు ఇరకాటంలో పడే పరిస్థితి ఉందని గ్రహించిన ఆ మాజీ మున్సిపల్ చైర్మన్.. ఇక ప్రస్తుతం కేంద్రంలో బీజేపీ ఆధికారంలో ఉన్నందున అందులో చేరితే కనీసం రాజకీయ మనుగడ నిలబెట్టుకోవచ్చని ఆ మాజీ మున్సిపల్ చైర్మన్ భావిస్తునట్లు తెలుస్తుంది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఆ మాజీ మున్సిపల్ చైర్మన్ ఉన్న ప్రస్తుత పార్టీలోనే ఇంకో వర్గం వారు మాత్రం ఆయనది ఏమీరా తిమ్మా అంటే ఎప్పుడు ఆటనే అన్నట్లు ఆయన పార్టీలు మారడం కొత్తేమి కాదని, ఎక్కడ ఆధికారం ఉంటే ఆ చైర్మన్ అక్కడ టవల్ వేస్తాడన్నది గద్వాల పట్టణంలో నానుడని, అందరికి తెలుసిందేనని, ఆ మాజీ చైర్మన్ మా పార్టీలో ఉన్న లాభంలేదు, లేకున్నా లాభం లేదని, బీజేపీ పార్టీ లోకి మారితే మాకుగానీ మా పార్టీకిగాని వచ్చిన నష్టం లేదని తనకంటూ ఏ క్యాడర్ ఉందో? గద్వాల పట్టణంలో జరిగిన ఎన్నికల పలితల్లో అందరికి అర్దమైందన్న విషయం ఆ మాజీ చైర్మన్ అంతర్మదనం చేసుకుంటే బాగుంటుందని, ప్రస్తుతం అదే పార్టీలోని నేతలు సెటైర్లు వేస్తున్నారు. కాగా అదే మాజీ చైర్మన్ వర్గం వారు మాత్రం అలాంటిది ఏమీ లేదు.. ఇవన్ని అబద్ధాలని, ఒట్టి ప్రాపగండా అని కొట్టి పారేస్తున్నారు. ఏది ఎమైన ఇది నిజమా..అబద్ధామా..? అనేది అన్యం, పుణ్యం ఆ జముల మ్మవ్వకే ఎరుకని పట్టణ ప్రజలు గుసగుసలాడుకుం టున్నారు.

# రైతులకు నీళ్లివ్వడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

**పంటల వేసుకునేందుకు సాగునీరు వెంటనే విడుదల చేయాలి**

**ర్యాలంపాడు, గుడ్డెందొడ్డి, రిజర్వాయర్ల కాలువలను సందర్శించిన బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**





**మన తొలివెలుగు, గద్వాల ప్రతినిధి గడ్డం సుధాకర్ :** రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జ్ బాసు హనుమంత నాయుడు విమర్శించారు. కనీసం కాలువల లో చెట్లు ను తొలగించలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని వాపోయారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్ల కింద ఉన్న కాలువలను పార్టీ నాయకులు, రైతులతో కలిసి బాసు హనుమంతు నాయుడు గార పరిశీలించారు. అనంతరం గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు రిజర్వాయర్లని సందర్శించి, ప్రస్తుతం రిజర్వాయర్లో నీటి సామర్థ్యాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూరాల రైట్ మెయిన్ కెనాల్ ను సందర్శించిన ఆయన కెనాల్ పూర్తిగా దెబ్బతిన్నదని, దానికి వెంటనే మరమ్మత్తులు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గుడ్డెందొడ్డి రిజర్వాయర్ లో 1 టీఎంసీ సామర్థ్యం నీళ్లు ఉన్నా.. రైతులు పంట పొలాలు వేసుకునేందుకు కాలువలకు నీళ్లు ఇవ్వలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ధ్వజమెత్తారు. కనీసం కాలువల్లో చెట్లను (జమ్ము) ను తొలగించలేని స్థితిలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వము ఉన్నాదని ఆరోపించారు. నీళ్లు ఇవ్వాలని అడిగితే కేటీఆర్, హరీష్ రావుని కోసి రక్తం పంటలకు చల్లితే పండుతాయని ముఖ్య మంత్రి అనడం ఎంతవరకు సముచితమని ప్రశ్నిం చారు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఇలా మాట్లాడ డం సిగ్గుచేటని విమర్శించారు. రైతులను, ప్రజాస్వామ్యాన్ని అవన మానిం చేలా ముఖ్యమంత్రి మాటలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు రెండు పంటలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. 24 గంటల విద్యుత్, పెట్టుబడి సాయం, రైతుబీమా వంటి పథకాలు ఎన్నో అందించారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క స్కీం కూడా అమలు చేయలేదని విమర్శించారు. పంటలు వేసుకునేందుకు అప్పటి ముఖ్యమం త్రి కేసీఆర్ సహకారంతో ఎప్పటికప్పుడు నీళ్లిచ్చి, పంటలను కాపాడామని గుర్తు చేశా రు. వెంటనే అధికారులు స్పందించి రైతులకు పంటలు వేసు కునేందుకు కాల్వలకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, అల్లాపాడు ప్రతాప్, శ్రీనివాస్ గౌడ్, సీ.కే. రంగన్న, చిన్నపాడు ఆంజనేయులు, ధర్మా రావు, బీచుపల్లి, లాలప్ప, మంత్ర నాయక్, మోనేష్ మారోజు, వెంకటేష్ నాయుడు,జజాంపల్లి భరత్ సింహారెడ్డి, కావాలి గోపి, గోవిందు, రాము, రజిని బాబు, నరసింహులు, సుభాష్ రంగారెడ్డి, వెంకటేష్, రమేష్, మాలిక్, ప్రవీణ్, కృష్ణ, మోహన్, భీమేష్, ఆంజనేయులు, నాగేష్, ఈరన్న, తిమ్మప్ప, రాముడు, మల్లికార్జున్, మహేందర్, జయన్న, వెంకటప్ప, శివ, నాగరాజు, కళ్యాణ్, పార్టీ నాయకు లు,కార్యకర్తలు, వివిధ గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పార్క్ స్థలం కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**అక్రమంగా పార్క్ స్థలాన్ని కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై న్యాయపరమైన, చట్టం పరమైన కేసులు పెట్టాలి**

**తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**







**మన తొలి వెలుగు, ఎల్బీనగర్ ప్రతినిధి :**ఉమ్మడి బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ కాలనీలో కబ్జాకు గురైన పార్క్ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్న వ్యక్తుల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన పార్క్ స్థలాన్ని సంరక్షించాలని బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రబారి ఆలె భాస్కర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామ రంగారెడ్డి లతో కలిసి బీ.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అక్రమంగా నిర్మిస్తున్న స్థలానికి చేరుకొని, కాలనీ వాసులతో కలిసి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్మాణం చేపట్టిన వ్యక్తుల పైన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీలైనంత త్వరగా చర్యలు తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు రవీందర్ గౌడ్, యశపాల్ గౌడ్, అంజన్ కుమార్ గౌడ్, విజయ్ కుమార్, వీరాస్వామి గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేష్ గౌడ్, నాయకులు రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, రామేశ్వర్, శ్రీనివాస్ శర్మ, సంగమేశ్వర్ రావు, మహేందర్ రెడ్డి, శ్రీనివాసరావు, సిద్ధేశ్వర్, అనిల్, సునీల్ రెడ్డి, రఘువీర్, రాజు, నరసింహ, మురళి, విజయ్ కుమార్, కిషోర్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, రాకేష్, సాయిరాం, మరియు కాలనీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, వెంకట్ రెడ్డి, కాలనీ సభ్యులు అరుణ, దుర్గ, స్వాతి, సత్య, ఉమా, శారద, బిందు, సత్యవేణి, మాధవి, భార్గవి, యాదమ్మ, సుచిత్ర, సరిత, ప్రసన్న, అశ్విని, సునీత, శ్రీ మాల, మహేశ్వరి, రమ్య, నాగలక్ష్మి, శారద మరియు తదితరులు ఉన్నారు.

## ఎస్పీని కలిసిన ఎక్సైజ్ సూపరింటెండెంట్




**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** వనపర్తి జిల్లా ఎస్పీ సునితా రెడ్డిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. లింగాచారి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీకి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ సునితా రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్, ఎక్సైజ్ శాఖలు సమిష్టి కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి సమన్వయంతో పనిచేస్తూ ప్రజా భద్రతకు, శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు.

## అభివృద్ధి బాటలో వనపర్తి

**జిల్లాలో పలు అధికారిక, అభివృద్ధి కార్యక్రమాలు జోరందుకున్నాయి**






**మన తొలివెలుగు, ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ప్రతినిధి ఎన్. హరీష్ :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 2018 నుంచి నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాధితులకు అందిన పరిహారంపై వారు కేసుల వారీగా సమీక్షించారు. ముఖ్యంగా గత రెండేళ్లలో విచారణలో ఉన్న 12 కేసుల పురోగతిని జిల్లా ఎస్పీ డీ. సునీత రెడ్డి కమిటీకి వివరించారు. మర్రికుంట కేజీబీవీ పాఠశాలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులు రూ.1.35 కోట్లతో జిల్లాలోని 16 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన స్మార్ట్ క్లాస్ రూమ్‌లను ఎంపీ మల్లు రవి, కలెక్టర్‌తో కలిసి ప్రారంభించారు. స్మార్ట్ బోర్డుపై సంతకం చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సాంకేతిక విద్యను అందించడం అభినందనీయమన్నారు.

**పంట మార్పిడిపై అవగాహన కల్పించాలి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్లు ఖీమ్యా నాయక్, వినోద్ కుమార్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రైతులు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపేలా పంట మార్పిడిపై అవగాహన కల్పించాలని, వర్షాకాలం దృష్ట్యా విత్తనాలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

## బీసీ మహిళను అవమానిస్తే ఊరుకోం

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి**

**బహిరంగ క్షమాపణకు గుదే మధుసూదన్ యాదవ్ డిమాండ్**



**మన తొలివెలుగు, మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్** :బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్ పట్ల యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను శ్రీకృష్ణ యాదవ సేవా సమితి తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సమితి సభ్యుడు గుదే మధుసూదన్ యాదవ్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. బీసీ మహిళను అవమానించడం అంటే యావత్ బీసీ సమాజాన్ని కించపరచడమేనని ఆయన తెలిపారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని, కానీ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదన్నారు. మహిళల గౌరవం గురించి మాట్లాడే కాంగ్రెస్ నాయకులు.. సొంత పార్టీ నేత వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. శివచరణ్ రెడ్డి వెంటనే ఈశ్వరమ్మ యాదవ్‌కు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనను తక్షణమే యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. బీసీలను కేవలం ఓట్ల కోసం వాడుకుని, గౌరవించే విషయంలో వివక్ష చూపిస్తే చూస్తూ ఊరుకోబోమని, బీసీల ఆత్మగౌరవం కోసం చట్టబద్ధంగా పోరాడుతామని హెచ్చరించారు.

